

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే దాసరి జన్మదిన వేడుకలు

పెద్దపల్లి,ఫిబ్రవరి 25:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని స్ఫూర్తి మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రంలో ఎంపీపీ బండారి స్రవంతి-శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాసరి జన్మదిన కేక్ ను కట్ చేసి దివ్యాంగులకు స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు.బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో దాసరి జన్మదిన కేక్ ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.మున్సిపల్ మాజీ కౌన్సిలర్,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తబ్రోజ్ ఖాన్ ఆధ్వర్యంలో దాసరి జన్మదిన వేడుకలను పట్టణంలోని జండా చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు.దాసరి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన జన్మదిన కేక్ ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం నిరుపేదలకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి అభివృద్ధి ప్రదాత,హరితమిత్ర అవార్డు గ్రహీత,పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్,మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి 69 ఏళ్ళు పూర్తిచేసుకున్న సందర్భంగా వారు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యలతో ఉండాలని పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు,పార్టీ శ్రేణుల పక్షాణ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజు,మండల అధ్యక్షులు మార్కు లక్ష్మణ్,నాయకులు కొయ్యడ సతీష్ గౌడ్,కౌన్సిలర్లు పెంచాల శ్రీధర్,పూదరి చంద్రశేఖర్,రేవల్లి స్వామి,బెక్కం ప్రశాంత్,కనుకుర్తి కార్తీక్,కోఆప్షన్ సభ్యులు ఫాహీమ్,చంద్రమౌళి,అజీజ్,రఫీ ఉల్లాఖాన్,పెద్దపల్లి పట్టణ వార్డు అధ్యక్షులు వెన్నం రవీందర్,కోట సమ్మయ్య గౌడ్,చొప్పరి అన్వేష్,మాజీ ఎంపీటీసీ సభ్యులు వైద శ్రీనివాస్,నాయకులు పల్లె మధు,లవన్ కుమార్,బొంకూరి నరేందర్,బొడ్డుపల్లి రామ్మూర్తి,పెరుక ప్రేమ్ కుమార్,కుక్క మనోజ్,కంది సంపత్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రచయితల వేదిక 8 వ రాష్ట్ర మహాసభల్లో పద్యకవి వెంకట్



మెట్ పల్లి, ఫిబ్రవరి 25 (ప్రజాకలం ప్రతినిధి) :

జగిత్యాల్ జిల్లా మెట్ పల్లి ,పెద్దాపూర్ క్యాంపు తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర విద్యాలయము జూనియర్ కళాశాల సంస్కృతోపన్యాసకులు, ప్రముఖపద్యకవి, వ్యాఖ్యాత బి.వెంకట్ హైదరాబాదులోని బషీర్ బాగులో గల ప్రెస్ క్లబ్ , ప్రజాకవి గద్దర్, ధిక్కార స్వరం నల్లెల రాజయ్య ప్రాంగణంలో జరిగిన తెలంగాణ రచయితల వేదిక 8 వ రాష్ట్ర మహాసభల్లో పాల్గొని వివిధ ప్రక్రియల సాహిత్యం పై సందేశమిచ్చారు. తెలంగాణ అస్తిత్వము,తెలంగాణ సాహిత్యము నాడు, నేడు, తెలంగాణ ఉద్యమము నాడు నేడు, తెలంగాణ సంస్కృతి, చరిత్ర, సామాజిక సమస్యలు మొదలగు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జయ జయహే తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత, ప్రముఖకవి,లోకకవి అందెశ్రీ, తెరవే రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుల్లి వేంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రతినిధి నేరెళ్ళ హన్మంతు,సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి, డా. కె. శ్రీనివాస్, ప్రొ. జయదేవ్ తిరుమలరావు, జూకంటి జగన్నాథం, ప్రొ సూరేపల్లి సుజాత, జూపాక సుభద్ర, ఉందిరా నారాయణ,గోపగాని రవీందర్, డా.సంగిశెట్టి శ్రీనివాస్ ,ప్రొ. కోదండరాం,కూకట్ల తిరుపతి, డా.సుంకిరెడ్డి నారాయణ రెడ్డి, తదితర ముఖ్య అతిథులు పాల్గొని అమూల్యమైన సందేశాలను అందించారు.

# కాశాయజెండా ఊపిరిగా బతికిన బీజేపీ నాయకుడు రాజారాం సింగ్

## -మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి



పెద్దపల్లి,ఫిబ్రవరి25:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పార్టీ సిద్దాంతమే ఊపిరిగా చివరి శ్వాసవరకు నిలిచిన గొప్ప నాయకుడిగా రాజారాం సింగ్ పెద్దపల్లి రాజకీయాల్లో నిలిచిపోతారని బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి అన్నారు.అనారోగ్యంతో మరణించిన బీజేపీ సీనియర్ నాయకుడు ఠాకూర్ రాజారాం సింగ్ భౌతికకాయాన్ని ఆదివారం సందర్శించిన గుజ్జుల కన్నీటి పర్యాంతం అయ్యారు.ఈ సందర్భంగా గుజ్జుల మాట్లాడుతూ 35 యేళ్ళుగా పార్టీ కోసం రాజారాం సింగ్ కష్టపడ్డారని,పలు మార్లు కౌన్సిలర్ ఎన్నికల్లో విజయానికి చేరువగా వచ్చి ఓడిపోయారని గుర్తు చేసుకున్నారు.ఆయన మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన పార్థీవ శరీరంపై బీజేపీ జెండా కప్పి నివాళులర్పించారు.గుజ్జుల వెంట మున్సిపల్ కౌన్సిలర్ కొంతం శ్రీనివాస్ రెడ్డి,నాయకులు రామ్ సింగ్, పిన్నింటి రాజు,రాపర్తి గోపి,బాలాజీ సింగ్,తదితరులు ఉన్నారు.

# బంగారం అప్పగించి సహృదయాన్ని చాటుకున్న కవిత



పెద్దపల్లి,ఫిబ్రవరి 25:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

రోడ్డుపై దొరికిన బంగారు నగలు పోలీసు లకు అప్పగించి సహృదయాన్ని చాటుకుంది ఒక మహిళ. పెద్దపల్లి పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం కాగజనగర్ గ్రామానికి చెందిన కోమరోజు కమల అనే మహిళ కుటుంబంతో కలిసి ఈనెల 23న పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంట గ్రామంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరకు హాజరయ్యింది.జాతరలోనే ఆమెకు చెందిన రెండు తులాల బంగారం,రూ.3వేల నగదును పోగొట్టుకుంది.అదే గ్రామానికి చెందిన చల్లోజు కవితకు బంగారు నగలు దొరకడంతో పెద్దపల్లి పోలీసులకు అప్పగించింది.

పెద్దపల్లిల్ సీఐ రాసూరి క్రిష్ణ,ఎస్సై లక్ష్మణ్ రావు పోగొట్టుకున్న బాధిత మహిళ కమలకు బంగారు నగలు,నగదును ఆదివారం అప్పగించారు.బాధ్యతగా వ్యవహరించిన కవితను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ ముత్యాల రాజ్యం,బ్రహ్మణపల్లి నర్సయ్య,సభ్యులు ఉన్నారు.



# ప్రపంచంలోనే బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగిన భారత్

**-అన్నిరంగాల్లో అద్భుత పురోగతి -రామ మందిరంతో విశ్వవ్యాప్తమైన దేశకీర్తి**

**-అవినీతి అంతమే మోదీ లక్ష్యం -వారసత్వ రాజకీయాలపై అలుపెరగని పోరు**

**-మూడోసారీ భాజపాదే అధికారం**

**-కేంద్ర మత్స్య,పశుసంవర్ధక,పాడిపరిశ్రమశాఖ మంత్రి పురుషోత్తం రూపాలా**



విజయ సంకల్ప యాత్రలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి

పెద్దపల్లి,ఫిబ్రవరి25:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) చరిత్రాత్మక నిర్ణయాలతో ప్రధాని మోదీ దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని,భాజపా కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని కేంద్ర పశు సంవర్ధక,మత్స్యశాఖ మంత్రి పురుషోత్తం రూపాల పేర్కొన్నారు.భాజపా ఆధ్వర్యంలో చేపట్టిన విజయ సంకల్పయాత్రలో భాగంగా ఆదివారం పెద్దపల్లి కి చేరుకున్న యాత్రను ఉద్దేశించి జండా చౌరస్థాలో నిర్వహించిన సభలో కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల మాట్లాడుతూ అయిదువందల యేళ్ళుగా వివాదంలో ఉన్న అయోధ్య రామాలయ నిర్మాణాన్ని పూర్తి చేసి కోట్లాది హిందువుల మనోభావాలను కాపాడిన ఘనత భారత ప్రధాని నరేంద్ర మోదీకి దక్కుతుందన్న ఆయన ప్రధాని నరేంద్రమోదీ తీసుకుంటున్న సాహసోపేతమైన నిర్ణయాలతో ప్రపంచంలోనే 5వ బలమైన ఆర్థిక దేశంగా భారత్ ఎదిగిందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కుటుంబ వారసత్వపాలన కారణంగా అంతులేని అవినీతి చోటుచేసుకుందని ఆరోపించారు.అందువల్లే దేశం వెనుకబాటుకు గురయ్యిందని గుర్తు చేశారు.వారసత్వ రాజకీయాలను మోదీ ఒంటరిగా ఎదుర్కుంటున్నారని,త్వరలోనే కాంగ్రెస్ పార్టీ వారసత్వ రాజకీయాలను అంతం చేసే దిశగా విజయం మోదీ నిర్ణయాలు ఉండబోతాయని ధీమా వ్యక్తం చేశారు.శాస్త్ర విజ్ఞాన రంగాల్లో దేశం దూసుకుపో తుందని,చందమామ మీద పరిశోధనలు చేసే స్థాయికి మన శాస్త్రజ్ఞులు చేరుకున్నారన్నారు. మహిళలు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తున్న బీజేపీ కి మరోసారి ఓటు వేసి మూడవసారి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని ఆయన పిలుపునిచ్చారు.

**ఆరు గ్యారెంటీల పేరుతో విజయం**

తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఘోరంగా మోసం చేసిందని,ఆచరణ సాధ్యంకాని ఆరు గ్యారెంటీల పేరు చెప్పి ఎన్నికల్లో గెలుపొందిందని రూపాలా దుయ్యబట్టారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు జరిపేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెడతామని భరోసా కల్పించారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే స్కాముల పార్టీగా అభివర్ణించిన ఆయన,ఒక కాంగ్రెస్ ఎంపీ ఇంట్లో లెక్కలు తేలని మూడు వందల కోట్ల నగదు దొరకడం ఇందుకు నిదర్శన మని ఘాటుగా వ్యాఖ్యానిం చారు.రాబోయే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ పార్టీ 370 స్థానాలను కైవసం చేసుకుంటుందని స్పష్టం చేశారు.ప్రదానమంత్రి నరేంద్ర మోడీ దేశంలో సుపరిపాలన కొనసాగిస్తున్నారని,దేశ అభ్యున్నతి,ప్రజా సంక్షేమానికి పాటుపడే భాజపా ప్రభుత్వాన్ని ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారన్నారు.ఈ సారి తెలంగాణలో అత్యధిక ఎంపీ స్థానాలు కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

**మోదీతోనే సంక్షేమ పథకాలు**

**-జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునిల్ రెడ్డి**

సబ్ కా సాత్ సబ్ కా వికాస్ పేరుతో మోదీ దేశంలోని ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునిల్ రెడ్డి అన్నారు.విజయ సంకల్ప యాత్రలో భాగంగా సునిల్ రెడ్డి మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితిలో కోవిడ్ వ్యాక్సిన్ టీకాను ఉచితంగా అందించి మోదీ తన గొప్ప మనసు చాటుకున్నరని ఆనందం.వ్యక్తం చేశారు.గ్రామ పంచాయతిల్లో జరుగుతున్న ప్రతీ పని వెనుక మోదీ సంకల్పం ఉందని తెలిపారు.బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీ పాలనలో అవినీతి తప్పా ప్రజలకు జరిగిన మేలేమీ జరగలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటేసి మోదీకి అండగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.విజయ సంకల్ప యాత్రలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్,చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ,పార్లమెంటు ప్రభారి కొప్పు భాష,పార్లమెంటు ఇంచార్జీ రావుల రాంనాథ్,దళిత మోర్చ జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్,నాయకులు క్యాతం వెంకటరమణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయకులు శిలారపు పర్వతాలు,అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్,నాయకులు తంగెడ రాజేశ్వర్ రావు,మునిసిపల్ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్,జంగ చక్రధర్ రెడ్డి,మేకల శ్రీనివాస్ యాదవ్,పోల్సాని సంపత్ రావు,శివంగారి సతీష్,బొడ్డుపల్లి అంజి,ఎర్రోళ్ళ శ్రీకాంత్,ఉప్పు కిరణ్,పెద్ద సంఖ్యలో మహిళలు,పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

# మోదీతోనే సంక్షేమ పథకాలు

## -జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునిల్ రెడ్డి

సబ్ కా సాత్ సబ్ కా వికాస్ పేరుతో మోదీ దేశంలోని ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునిల్ రెడ్డి అన్నారు.విజయ సంకల్ప యాత్రలో భాగంగా సునిల్ రెడ్డి మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితిలో కోవిడ్ వ్యాక్సిన్ టీకాను ఉచితంగా అందించి మోదీ తన గొప్ప మనసు చాటుకున్నరని ఆనందం.వ్యక్తం చేశారు.గ్రామ పంచాయతిల్లో జరుగుతున్న ప్రతీ పని వెనుక మోదీ సంకల్పం ఉందని తెలిపారు.బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీ పాలనలో అవినీతి తప్పా ప్రజలకు జరిగిన మేలేమీ జరగలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటేసి మోదీకి అండగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.విజయ సంకల్ప యాత్రలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్,చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ,పార్లమెంటు ప్రభారి కొప్పు భాష,పార్లమెంటు ఇంచార్జీ రావుల రాంనాథ్,దళిత మోర్చ జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్,నాయకులు క్యాతం వెంకటరమణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయకులు శిలారపు పర్వతాలు,అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్,నాయకులు తంగెడ రాజేశ్వర్ రావు,మునిసిపల్ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్,జంగ చక్రధర్ రెడ్డి,మేకల శ్రీనివాస్ యాదవ్,పోల్సాని సంపత్ రావు,శివంగారి సతీష్,బొడ్డుపల్లి అంజి,ఎర్రోళ్ళ శ్రీకాంత్,ఉప్పు కిరణ్,పెద్ద సంఖ్యలో మహిళలు,పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ విజయ సంకల్ప యాత్రలో పాల్గోన్న పార్టీ శ్రేణులు..ప్రజలు

# పనిచేసే వారికే పదవులు...!!

## - వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవులపై ఆశావాహుల కన్ను

## - అసలైన నాయకులకే పదవులు ఇవ్వాలంటున్న పార్టీ నేతలు




మెట్ పల్లి, ఫిబ్రవరి 25 (ప్రజాకలం ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవులను నియమించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ఇటీవల కోరుట్ల నియోజకవర్గంలోని నాలుగు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు రిజర్వేషన్లు ఖరారు చేసన్తా ఉత్తర్వులు జారీ చేసింది. కోరుట్ల నియోజకవర్గంలోని మెట్ పల్లి మార్కెట్ కు ఓసీ, కోరుట్లకు ఓసీ, మల్లాపూర్ బీసీ, ఇబ్రహీంపట్నం ఓసీ చొప్పున రిజర్వేషన్లను ఖరారు చేశారు. అయితే వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను దక్కించుకోవడానికి ఎంతోమంది ఆశావాహులు ఇప్పటినుండే ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఇది ఇలా ఉండగా పార్టీలో పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్న నాయకులకు మాత్రమే నామినేటెడ్ పోస్టుల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. పార్టీలు మారుతూ పార్టీ ప్రతిష్టతకు భంగం కలిగించే నాయకులకు కాకుండా పార్టీ బలోపేతం కోసం నిబద్ధతతో పనిచేసే నాయకులకు మాత్రమే నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. కాగా వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవులకు ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయడంతో ఆశావాహులు పార్టీ పెద్దలను మచ్చిక చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

ఎలాగైనా మార్కెట్ కమిటీ చైర్మన్ లేదా వైస్ చైర్మన్ పదవిని తమకు కేటాయించాలని కోరుతూ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. ఇన్చార్జి మంత్రితో పాటు రాష్ట్రస్థాయి నేతలతో అవసరమైన మంతనాలు జరుపుతూ తమకు పదవులు దక్కే విధంగా కొంతమంది నేతలు అవసరమైన ప్రయత్నాలు చేస్తున్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లోపే వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుంది. మరి మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు ఎవరికి దక్కుతాయో తెలియాలంటే కొద్ది రోజులు వేచి చూడాల్సిందే.



# కాంగ్రెస్ పార్టీ కోవర్ట్ పన్నాల మాధవరెడ్డి

## టిఆర్ఎస్ లో ఉంటూ ఎన్నికల్లో కాంగ్రెస్ కు పని చేసారని విమర్శ

## బి ఆర్ ఎస్ పార్టీ నుండి సస్పెండ్

## - బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బోయిన్పల్లి చంద్రశేఖర రావు

మెట్ పల్లి, ఫిబ్రవరి 25 (ప్రజాకలం ప్రతినిధి) :: కాంగ్రెస్ పార్టీ కొవ్వొట్టుగా పన్నాల మాధవరెడ్డి పని చేశాడని బీఆర్ఎస్ లో కాంగ్రెస్ పార్టీకి పనిచేసిన కారణంగా బీఆర్ఎస్ పార్టీ యొక్క నిబంధనల ప్రకారం పన్నాల మాధవ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్టు బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బోయిన్పల్లి చంద్రశేఖర రావు అన్నారు ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ మొన్న జరిగిన సాధారణ ఎలక్షన్ లో కో ఆప్షన్ పన్నాల మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ కోవర్టుగా ఉండి పార్టీ అంతర్గత విషయాలను కాంగ్రెస్ పార్టీకి అందజే యడం జరిగింది. ఈ విషయము పలుమార్లు జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దృష్టికి తీసుకు పోవడం జరిగిందని అన్నారు.

జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మందలిం చడం కూడా జరిగిందని అయినప్పటికీ పన్నాల మాధవరెడ్డి తీరు మార్చుకోలేదు. శనివారం మున్సిపల్ చైర్మన్ భర్తపై అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగింది దానిపై బీఆర్ఎస్ పార్టీ పక్షాన ఖండిస్తున్నామని ఆరోపణ రుజువు చేయాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెంటనే జిల్లా అధ్యక్షుని ఆదేశాల మేరకు పన్నాల మాధవరెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్టు తెలిపారు.

అదేవిధంగా కోఆప్షన్ పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు బోయినపల్లి చంద్రశేఖర రావు, కౌన్సిలర్స్ మొరపు గంగాధర్ లంక గంగాధర్, అంగడి పురుషోత్తం మార్గం హనుమాన్లు. బీ ఆర్ ఎస్ నాయ కులు వజిగిరి శ్రీనివాస్ ద్యావన పెల్లి రాజారాం, కొమిరెడ్డి శ్రీనివాస్, ఎనుగందుల శ్రీనివాస్ గౌడు,జియా, ఉజ్జల శ్రీనివాస్ తదితరులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విశ్వకర్మ యోజనలో గాండ్ల తెలికులను చేర్చాలి

## -కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలకు వినతిపత్రం అందజేసిన గాండ్ల తెలికులు



పెద్దపల్లి,ఫిబ్రవరి 25: (ప్రజాకలం జిల్లాప్రతినిధి)

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విశ్వకర్మ యోజన పథకంలో గాండ్ల తెలికులను చేర్చాలని గాండ్ల తెలికుల యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు లెక్కల నగేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు జక్కం రమాదేవి కోరారు. ఈ మేరకు పెద్దపల్లి పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలకు ఆదివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గాండ్ల కులస్థులకు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని,నిరుద్యోగ యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ ఇప్పించాలని వివరించారు. తమ సమస్యలను పరిష్కరించేలా ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళ్లాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు స్వప్న,జక్కం స్వరూప,వెన్నంపల్లి శరత్, జక్కం మహేష్,జక్కం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ కమిటీ చైర్మన్ జరుపుల రవి నాయక్




మెట్ పల్లి, ఫిబ్రవరి 25 (ప్రజాకలం ప్రతినిధి) :కోరుట్ల నియోజకవర్గ సంత్ సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ చైర్మన్ గా జరుపుల రవి నాయక్ ఎన్నుకున్నారు. అలాగే , వైస్ చైర్మన్ గా గుగ్లవత్ ప్రభాకర్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వాహకులు నునవాత్ రాజు, జరుపుల రాయల్ నాయక్,గుగ్లవత్ శివాలాల్ నాయక్, భీంరాజ్ నాయక్, వసంత్, సుధాకర్,ప్రసాద్ లు తెలిపారు. బంజారా అభివృద్ధికి పాటుపడుతానని తెలిపారు.

అంతేకాకుండా మెట్పల్లి లో సేవాలాల్ మహరాజ్ మందిరం నిర్మాణం కు పాటువడుతానని ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జరుపుల బుజ్జి గోవింద్ నాయక్,జాముున రాములు నాయక్,శంకర్ నాయక్,ఎర్రపుర్ సర్పంచ్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహిళా సంఘం

# అధ్యక్షురాలు పుల్లూరి మధుమిత కు ఘన సన్మానం



మెట్ పల్లి, ఫిబ్రవరి 25 (ప్రజాకలం ప్రతినిధి) :: ఆర్య వైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలుగా ఎన్నికైన పుల్లూరి మధుమితను స్నేహాలయ కిట్టి పార్టీ సభ్య లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుల్లూరి మధుమిత మాట్లాడుతూ ఆర్యవైశ్య మహిళా సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహాలయ కిట్టి పార్టీ సభ్యులు బండారి పావని, కోట ధనలక్ష్మి, బండారి హరీష, పడిగల కవిత, ఎలగందుల సంధ్య ,బండారి రేవతి, దేవరశెట్టి మంజుల, అనంతుల స్మిత తదితరులు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న స్నేహాలయ కిట్టి పార్టీ సభ్యులు మెట్పల్లి పట్టణంలో స్నేహాలయా కిట్టి పార్టీ ఆధ్వర్యంలో కిట్టి పార్టీ సభ్యురాలు అయిన పుల్లూరి మధుమిత మెట్పల్లి పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలుగా ఎన్నికైన సందర్భంగా కిట్టి పార్టీ సభ్యులు బండారి పావని కోట ధనలక్ష్మి బండారి హరీసా పడిగల కవిత ఎలగందుల సంధ్య బండారి రేవతి దేవరశెట్టి మంజుల అనంతుల స్మిత పాల్గొన్నారు

# ఘనంగా సద్గురు సంతు రవిదాస్ మహారాజ్ జయంతి



పెద్దపల్లి,ఫిబ్రవరి 25:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ఘనంగా సద్గురు సంతు రవిదాస్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఆదివారం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామాయపల్లి,బుధవారం పేటలో ఘనంగా నిర్వహించారు. సంతు రవిదాస్ భక్తి మార్గ సౌత్ ఇండియా కమిటీ మెంబర్ కర్నూల్ శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జయంతి ఉత్సవాలకు రామగిరి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఆరెల్లి దేవక్క- కొమురయ్య గౌడ్ హాజరై సద్గురు సంతు రవిదాస్ మహారాజ్ చిత్ర పటానికి పులమాలలు వెసి ఘన నివాళులర్పించారు.

అనంతరం ఎంపీపీ దేవక్క మాట్లాడుతూ 600 సంవత్సరాల క్రితమే అందరూ భగవంతుని చేరుకోవచ్చు అనే సందేశాన్ని ఇచ్చి విశ్వ గురువుగా మారిన సంతు రవిదాస్ మహారాజును నేటి సమాజం ఆదర్శంగా తీసుకోవాలని,వందల సంవత్సరాల క్రితమే మీరాబాయి లాంటి జ్ఞానవంతురాలు అయిన మహిళలు కూడా సొంత రవిదాస్ యొక్క భక్తురాలుగా,శిష్యురాలుగా మారిపోవడం అంటే ఆయన ఎంత గొప్పవారో అర్థమవుతుందని,అలాంటి మహనీయుని యొక్క ఆశయాలను మనం నెరవేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవనూరి శ్రీనివాస్ రజిత,ఉప్పరి సంఘం నాయకులు కాటుపల్లి శంకర్,రేషన్ డీలర్ల సంఘ సభ్యులు కన్నూరి మల్లేష్,ఉస్మానియా యూనివర్సిటీ స్కాలర్ కర్నూల్ గాండ్ల అనిల్ రాజు,సమ్మయ్య,రాహుల్,అడ్దూరి మల్లయ్య,కానూరి రాకేష్,అవిలాష్, యువకులు,గ్రామప్రజలు,తదితరులు,పాల్గోన్నారు.

# పెన్షనర్స్ వాయిస్ ఆవిష్కరణ




జగిత్యాల ఫిబ్రవరి 25(ప్రజాకలం జిల్లా (ప్రతినిధి):తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ రూపొందించిన పెన్షనర్ల గొంతుక లా మలచిన పెన్షనర్స్ వాయిస్ మాస పత్రికను ఆ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ ఆవిష్కరించారు. ఆదివారం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కార్యాలయం కౌన్సెలింగ్ కేంద్రంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ తమ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొంది టీ ఉద్యోగుల జేఏసి అనుబంధ అసోసియేషన్ గా పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో పోరాడు తున్నదన్నారు. తమ అసోసియేషన్ వినతిపై పెన్షనర్ల సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి పెన్షనర్ల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకు పోవడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,సహాయ అధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,ఉపాధ్యక్షులు వెలుముల ప్రకాష్,ఎం.డి.యాకూబ్,దిండిగాల విట్టల్,మహిళా కార్యదర్శి బి.కరుణ,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల అశోక్ రావు,కొయ్యడ సత్యనారాయణ ,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు గంగాధర్,మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్ ,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, కార్యదర్శి లింగన్న,ఉపాధ్యక్షుడు దుబ్బేశం,రాయికల్ అధ్యక్షుడు వేణుగోపాల్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికలకు సిద్ధం కండి

## బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల లింబాద్రి కార్యకర్తలకు పిలుపు

## పార్లమెంటు ఎన్నికలకు సిద్ధం కండి



మెట్ పల్లి, ఫిబ్రవరి 25 (ప్రజాకలం ప్రతినిధి) :బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల లింబాద్రి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా సమీక్ష సమావేశం జిల్లా అధ్యక్షుడు బల్కం మల్లేష్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోన్ 1 అదిలాబాద్, నిజాంబాద్, కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ పుప్పాల లింబాద్రి ముఖ్యఅతిథిగా పాల్గొని లింబాద్రి ప్రసంగిస్తూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు సైనికులుగా పని చేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లాలో ధర్మపురి, కోరుట్ల ,జగిత్యాల నియోజకవర్గంలలో నియోజకవర్గ మండల బూత్ కమిటీలు వేసి పార్టీ పటిష్టానికి కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని, పెట్రోల్ డీజిల్, సిలిండర్ ధరలు పెరుగుదల, నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ప్రధాని మోసం చేసినడని ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అమ్మడం బిజెపి ప్రభుత్వానికి సిగ్గుచేటని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి చిర్ర శంకర్ జిల్లా అధ్యక్షుడు బల్కం మల్లేష్ యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి సంపత్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి రఫీక్ ధర్మపురి కోరుట్ల జగిత్యాల నియోజకవర్గం నాయకులు గొర్రె భీమన్న మారెన్ పెల్లి శ్రీధర్ శ్రీనివాస్ రాంపల్లి బాలరాజు నక్క గంగాధర్ ప్రవీణ్ శంకర్ తిరుపతి శేఖర్ వేణు బన్నీ రమేష్ లతోపాటు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఎస్పీలో పలువురు చేరారు. మల్యాల మండల కేంద్రానికి చెందిన బిసి వర్గానికి చెందిన జలంధర్ అంజయ్య జగిత్యాల పట్టణానికి చెందిన ఎండి రఫీక్ మెట్పల్లి మండలానికి చెందిన తదితరులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# అంగరంగ వైభవంగా అమ్మవార్ల జాతర మహోత్సవం

బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి:

బుగ్గారం మండల కేంద్రంలో ప్రతి ఏటా దవాళ్ళ పౌర్ణమి అనంతరం వచ్చే ఆదివారం రోజున శ్రీ ముత్యాల పోచమ్మ నల్ల పోచమ్మ అమ్మవార్ల రథోత్సవ వేడుకలు జరుపటం ఆనవాయితీగా వస్తుది. అలాగే ఈ సంవత్సరం కూడా ఆదివారం ఆలయ కమిటీ,మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించింది. ఒగ్గు కళాకారుల నృత్య ప్రదర్శన డప్పు సప్పుళ్లతో గ్రామంలో ఊరేగింపు చేశారు. ఉదయం నుండి గ్రామ పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు మొక్కలు చెల్లించుకున్నారు. శివదీక్షా స్వాములు మరియు శివసత్తులు డోలు వాయిద్యాల మధ్య దేవాలయం వరకు ఊరేగింపుగా వచ్చారు. అనంతరం పూజాది కార్యక్రమాలు నిర్వహించి బోనాలు సమర్పించారు. అనంతరం రథోత్సవ కార్యక్రమం మహిళలు ఉత్సాహం పాల్గొని రథం లాగారు. అలాగే జాతర మహొత్సవానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,స్థానిక ఎంపీపీ బాదినేని రాజమణి,జెడ్పిటిసి బాదినేని రాజేందర్,కో ఆప్షన్ అబ్దుల్ రెహమాన్,ఆలయ కమిటీ అధ్యక్షుడు మసర్థి నర్సయ్య, ఉపాధ్యక్షుడు పరుమాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కాసెట్టి రమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల సుభాష్,తెరాస మండలాధ్యక్షులు గలిపెల్లి మహేష్,బీజేపీ అధ్యక్షులు శ్రీధర్, నగునూరి నర్సాగౌడ్,జంగ శ్రీనివాస్,సిగిరి అంజిత్ కుమార్, తాడెపు లింగన్న, పెద్దనవేణి శంకర్,ఆలయ కమిటీ సభ్యులు,శివా దీక్షా స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మార్చి 3న సీపీఐ సమావేశం

## - పెద్దపల్లి జిల్లా సీపీఐ కార్యదర్శి తాండ్ర సదానందం

పెద్దపల్లి,ఫిబ్రవరి 24:(ప్రజాకలం ప్రతినిధి)

మార్చి 3న పెద్దపల్లి జిల్లా గోదావరిఖని భాస్కర రావు భవన్ లో నిర్వహించనున్న పెద్దపల్లి పార్లమెంట్ స్థాయి సీపీఐ పార్టీ సాధారణ కమిటీ సమావేశంను విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా సీపీఐ కార్యదర్శి తండ్రా సదానంద పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్యఅధితులుగా కొత్తగూడెం శాసనసభ్యులు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు,సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి,సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేన శంకర్,వాసిరెడ్డి సీతారామయ్య తదితరులు హాజరవుతున్న ఈ సమావేశానికి పెద్దపల్లి పార్లమెంట్ పరిధి లోని పెద్దపల్లి,రామగుండం,మంథని, ధర్మపురి, చెన్నూరు,మంచిర్యాల, బెల్లంపల్లి,నియోజకవర్గాల పార్టీ కన్వీనర్లు,కౌన్సిల్,ప్రజాసంఘాల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

